# శిష్యత్వపు గురుతులు

## చదువుటకు నియమించినవి #19

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు (కొనసాగింది).
  H. హేరోదు భూ భాగం నుండి మరోసారి దూరమగుట (కొనసాగింది).
    6. దయ్యముపట్టిన బాలుని బాగుచేయుట (మత్తయి 17:14–21; మార్కు 9:14–29; లూకా 9:37–43).
    7. గలిలయకు తిరిగి వచ్చుట (మరల ఆయన మరణము ప్రవచింపబడింది) (మత్తయి 17:22, 23; మార్కు 9:30–32; లూకా 9:43–45).
  I. దేవాలయ సుంకమును గూర్చిన ప్రశ్న (మత్తయి 17:24–27).
  J. పిల్లలవలెనుండ నవసరతను గూర్చిన బోధ (మత్తయి 18:1–14; మార్కు 9:33–50; లూకా 9:46–50).

## పరిచయం

ఆయన భూ పరిచర్య కాలపు చివరి దినాల్లో, తన నిర్గమనము కొరకు యేసు తన శిష్యులను సిద్ధపరచుట మీద దృష్టి నిలిపారు. ఆయన పయనిస్తుండగా, “అది ఎవనికిని తెలియుట ఆయనకిష్టము లేకపోయెను; ఏలయనగా ఆయన తన శిష్యులకు బోధించుచు ...” (మార్కు 9:30బి, 31). ఆయన తన శిష్యులతో ఉండి[1] “వారికి బోధించునట్లు” అని ఒక వివరణలో చెప్పబడింది. “బహిరంగముగా తెలియబడుట ఆయనకు యిష్టము లేకపోయెను.” ఈ ఉపదేశంలో మరల వచ్చే చర్చనీయాంశం “నా శిష్యుడైయుండడమంటే అర్థమేమి?” అని వ్యక్తపరచవచ్చు. ఈ పాఠాలు అపొస్తలులకు అవసరం; మనకు కూడా అవసరమే.

## ప్రభువు బలమునందు నమ్మికయుంచుము, నీ సొంత సామర్థ్యమునందు కాదు (మత్తయి 17:14-21; మార్కు 9:14-29; లూకా 9:37-43)

ప్రభువు రూపాంతరం పొందిన “పరిశుద్ధపర్వతము” నుండి (2 పేతురు 1:18), యేసుతో పేతురు, యాకోబు, యోహానులు దిగివచ్చుటతో మన పఠనం ప్రారంభమౌతుంది. పది ఆజ్ఞలు పొంది మోషే కిందికి దిగివచ్చినప్పుడు, అవిధేయతతో కూడిన సంక్షోభంతో అతడు ఆహ్వానించబడ్డాడు (నిర్గమ. 32); రూపాంతరపు కొండపైనుండి క్రీస్తు దిగివచ్చినప్పుడు, అవిశ్వాసపు అయోమయంతో ఆయనకు స్వాగతం పలికారు.

ఒక మనిషి దయ్యము పట్టిన తన కుమారుని నయముచేయమని యేసువద్దకు తీసికొని వచ్చాడు, అయితే ప్రభువు శిష్యులు ఆ దయ్యాన్ని వెళ్లగొట్ట లేకపోయారు. ఆ పరిస్థితిని ఉపయోగించుకొని ఆయన పరిచర్యను చెడగొట్టాలనే ఆలోచనతో నిరంతరం హాజరయ్యే శాస్త్రులు విమర్శిస్తున్నారు.[2] అక్కడున్న వారందరిలో (అంటే శాస్త్రులు, జనసమూహం, బాలుని తండ్రి, ప్రభువు శిష్యులతో సహా) ఉన్న అవిశ్వాసపు బలహీనత క్రీస్తు హృదయాన్ని భంగపరచింది (మత్తయి 17:17; మార్కు 9:19; లూకా 9:41). వారు నమ్మదగని వారైనను ఆయన నమ్మదగినవాడుగా[3] ఉండి, ఆ బాలుని ఆయన స్వస్థపరచాడు[4] (మత్తయి 17:18; మార్కు 9:25, 26; లూకా 9:41).

తరువాత, ప్రభువును, ఆయన శిష్యులును ఒంటరిగానున్నప్పుడు, "మేమెందుచేత దానిని (దయ్యమును) వెళ్లగొట్టలేక పోతిమని అడిగిరి" (మత్తయి 17:19; మార్కు 9:28). "అందుకాయన – మీ అల్ప విశ్వాసము చేతనే; మీకు ఆవగింజంత విశ్వాసముండినయెడల ఈ కొండను చూచి – ఇక్కడ నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను" (మత్తయి 17:20, 21).[5] కథలోని తండ్రివలెనే (మార్కు 9:24), శిష్యులు నమ్మారు – అయినా వారు నిజంగా నమ్మలేదు (మత్తయి 17:20). మనవలెనే, వారుకూడా విశ్వాసంతో పెనుగులాడారు.

దయ్యమును వెళ్లగొట్టగల తమ సామర్థ్యమందు నమ్మికయుంచుటవలన అపొస్తలులు ఆ దయ్యాన్ని వెళ్లగొట్టలేకపోయారని అనేకమంది వ్యాఖ్యాన కర్తలు నమ్ముతారు.[6] "... దేవునియందేగాని, మాయందే మేము నమ్మికయుంచకుండునట్లు" అని పౌలు వ్రాశాడు (2 కొరింథీ 1:9). ఎంతో కాలం క్రిందట, "నీతియుక్తమైన బలులు అర్పించుచు యెహోవాను నమ్ముకొనుడి" అని దావీదు రాశాడు (కీర్తన. 4:5). జ్ఞాని ఈ భావననే ప్రతిధ్వనింపజేశాడు: "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మికయుంచుము" (సామెతలు 3:5).

నిజమైన శిష్యుడు తన సొంత పొరపాట్లను గుర్తిస్తాడు (రోమా. 3:10). తన శక్తికొరకు అతడు ప్రభువునందు నమ్మికయుంచుతాడు (2 సమూ. 22:31; కీర్తన. 9:10; 37:3, 5; 40:3, 4; 115:10, 11; యెషయా 26:4; ఫిలిప్పీ. 2:24లను చూడు).

## నీ సొంత గ్రహింపుమీద గాక, ప్రభువు మాటమీద ఆధారపడుము (మత్తయి 17:22, 23; మార్కు 9:30-32; లూకా 9:43-45)

"ఫిలిప్పుదైన కైసరయ" ప్రాంతం నుండి (మత్తయి 16:13; మార్కు 8:27 చూడు) యేసును, ఆయన అపొస్తలులును గలిలయకు తిరిగి వచ్చారు (మత్తయి 17:22; మార్కు 9:30).[7] గత పర్యటనలో జరిగిన దానికి భిన్నంగా, ఆ ప్రాంతంలో పయనించేటప్పుడు, జన సమూహాలు తన చుట్టులేకుండేలా క్రీస్తు చూడ ప్రయత్నించారు. గతంలో గుర్తించినట్టే, వారు గలిలయగుండా వెళ్లుచున్నప్పుడు, "అది ఎవనికిని తెలియుట ఆయనకిష్టములేక

పోయెను; ఏలయనగా ఆయన తన శిష్యులకు బోధించు"టకు తగిన సమయం కోసం ఎదురుచూస్తున్నారు (మార్కు 9:30, 31).

ఆయన మాటిమాటికి ప్రస్తావించిన అంశం, తనకు ఆసన్నమైన మరణం: "ఆయన తన శిష్యులకు బోధించుచు – మనుష్యకుమారుడు మనుష్యుల చేతికి అప్పగింప బడుచున్నాడు, వారాయనను చంపెదరు, చంపబడిన మూడు దినములకు ఆయన లేచునని వారితో చెప్పెను"[8] (మార్కు 9:31; మత్తయి 17:22, 23).

లూకా రచన ప్రకారం, ఈ ప్రకటనను ఆయన,"– ఈ మాటలు మీ చెవులలో నాటనియ్యుడి" అనే పరిచయ వాక్యముతో చేశారు (లూకా 9:44ఎ). అంటే, "ఆలకించండి, నిజంగా ఆలకించండి, మరియు దీన్ని గూర్చి ఆలోచించండి! ఆలకించి నేను చెప్పేదానిని జ్ఞాపకముంచుకొనండి! ఆలకించి అర్థం చేసికొనండి!" అన్నట్టు. ఆలకించడం అనేది కేవలం వినడం కాదు. ప్రభువు ఎప్పుడు మాట్లాడినా, ఆయన మాటలు మన చెవులలో, మనస్సులో యింకాలి – అవి మన జీవితాల్లో ప్రదర్శింపబడాలి.

శిష్యులు ఆయన మాటలకు "బహుగా దుఃఖపడిరి" (మత్తయి 17:23). అయినను "వారు ఆ మాట గ్రహింపలేదు" (మార్కు 9:32). మెస్సీయాను గూర్చిన వారి నిరీక్షణకు మెస్సీయా చనిపోవడమనేది వ్యతిరేకముగా ఉన్నందున ఆయన మరణమనే ప్రతిపాదనను వారు గ్రహింపలేక యున్నారు.[9] వారు పునరుత్థానమనే ప్రతిపాదనను గ్రహించలేక పోయారు ఎందుకంటే ఆ భావన వారి అనుభవానికి భిన్నంగా ఉంది (మార్కు 9:10).

అది వారు గ్రహించకపోయినా, దాని విషయమై వారు ఆయనను అడగడానికి భయపడ్డారు (మార్కు 9:32బి). వారి ప్రశ్నలు అవిశ్వాసంగా ఎంచబడతాయని తలంచినందున వారు భయపడి యుండవచ్చు. పేతురు గద్దింపబడినట్టే వారును గద్దింపబడతారనే ఉద్దేశంతో వారు భయపడియుండవచ్చు (మత్తయి 16:23). వారి విషయ పరిజ్ఞానపు లేమిని వ్యక్తపరచడానికి వారు భయపడియుండవచ్చు. నా తెలివి తక్కువతనాన్ని గుర్తించడమే జ్ఞానం సంపాదించడానికి మార్గమని నేను చాలకాలం క్రిందట నేర్చుకున్నాను. అలాటి గుర్తింపు బాధాకరమైనదైనా, అది అవసరమైనదే.

ఈ సంఘటన లూకా రచనలో ఒక వింతైన సంఘటనను చేర్చుతుంది: "అయితే వారా మాట గ్రహింపకుండునట్లు అది వారికి మరుగు చేయబడెను" (లూకా 9:45). ఎవరు లేక ఏది దాని అర్థాన్ని శిష్యులనుండి దాచింది? ప్రభువే దాని భావాన్ని వారికి దాచియుండవచ్చు. ఎందుకంటే వారు దాన్ని గ్రహించితే, అందులో వారు ముంచితేల్చబడేవారే, సాతాను దాన్ని వారికి మరుగుచేసియుండవచ్చు – ఎందుకంటే మనుష్యుల మనస్సుల్లోనుండి వాడు వాక్యాన్ని ఎత్తుకొని పోతాడు (లూకా 8:12) "అలా మరుగు చేయబడడం దేవుని నమూనాను బట్టి కలిగింది కాదు కాని అది మనుష్యుల పరిమితులను బట్టి ఏర్పడిందే" అని బర్టన్ కఫ్మన్ అన్నదాన్ని నేను అనుమానిస్తున్నా,[10] రాజ్యమును గూర్చి అపొస్తలులు ముందుగా చేసిన ఊహాగానాలనుబట్టి ఈ మరుగు చేయుట జరిగి ఉండవచ్చు.

అది నిజమైనా కాకపోయినా, సమీపిస్తున్న ప్రభువు యొక్క మరణం, సమాధి, పునరుత్థాలను గూర్చి అంగీకరించడానికి శిష్యులకు కష్టతరముగా ఉంది. ఒకని సొంత

భావాలకు, తార్కిక వివేచనకు ఏకీభవించకపోయినా, ప్రభువు చెప్పిన దానిని అంగీకరించడమనేది శిష్యునికి ఉండవలసిన ప్రధాన లక్షణమైయుంది; మానవ జ్ఞానం మీద ఆధారపడడం వ్యర్థమని పౌలు ఈ క్రింది విధంగా వర్ణించాడు:

> సిలువను గూర్చిన వార్త, నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి. ఇందు విషయమై [జ్ఞానుల జ్ఞానము నాశనము చేతును. వివేకుల వివేకమును శూన్యపరతును] అని వ్రాయబడియున్నది.
>
> జ్ఞాని యేమయ్యెను? శాస్త్రి యేమయ్యెను? ఈలోకపు తర్కవాది యేమయ్యెను? ఈలోక జ్ఞానమును దేవుడు వెఱ్ఱితనముగా చేసియున్నాడు గదా? దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానముచేత దేవునిని ఎరుగకుండినందున, సువార్త ప్రకటనయను వెఱ్ఱితనము చేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను (1 కొరింథీ. 1:18-21).

నిజమైన శిష్యుడు తన స్వబుద్ధిని ఆధారం చేసికొనక (సామెతలు 3:5), దేవుని బయల్పాటు మీద ఆధారపడతాడు (2 తిమోతి. 3:16, 17).

## నీ సొంత హక్కులు కాదు, ప్రభువు పనిని గూర్చి అక్కర కలిగియుండు (మత్తయి 17:24-27[11])

ప్రభువైన యేసూ, ఆయన బృందం గలిలయలో సంచరించుతూ, ఆ ప్రాంతంలో తన పరిచర్యకు కేంద్రంగా ఉన్న పట్టణానికి తిరిగి వచ్చారు "వారు కపెర్నహూమునకు వచ్చినప్పుడు అరషెకెలు అను పన్ను వసూలుచేయువారు పేతురునొద్దకు వచ్చి, 'మీ బోధకుడు ఈ అరషెకెలు చెల్లింపడా' అని అడుగగా - చెల్లించుననెను" (24 వ.).

గ్రీకు పదం కేవలం రెండు డ్రాచ్మ అని ఉంది[12] డ్రాచ్మ అనేది గ్రీకు నాణ్యం[13] సుమారు రోమీయుల దేనారమంత ఉంటుంది (లూకా 7:41; యోహాను 6:7లను చూడు). ఇది ఒక కూలివాని దిన కూలి[14] (మత్తయి 20:2).

ఆది భాషలో సుంకము అనే పదం 24వ వచనంలో కన్పించదు, అయితే 25వ వచనంలో ప్రభువు ఆ పదాన్ని ఉపయోగించారు. చర్చలో ఉన్న ఈ సుంకం దేవాలయపు సుంకం.[15] ఇరవైయేండ్ల పైబడిన యూదుడు, దేవాలయాన్ని నిర్వహించడానికి ఆరాధనకును సంబంధించి ప్రతి మగవాడును అరషెకెలు పన్ను చెల్లించవలసిందిగా మోషే ధర్మశాస్త్రం కోరుతుంది (నిర్గమ. 30:11-16; 2 రాజులు 12:12; 2 దినవృ. 24:5-9; నెహెమ్యా 10:32). ఒక షెకెలు రమారమి నాలుగు దేనారాలు లేక నాలుగు డ్రాచ్మకు సమంగా ఉంటుంది. గనుక అరషెకెలు అంటే, రెండు దేనారాలు లేక రెండు డ్రాచ్మలు.

ఇక్కడ పన్ను వసూలు చేసేవారు రోమీయులు సుంకరులుగాక, యూదుల దేవాలాయానికి సంబంధించిన అధికారులైయుండవచ్చు. ఆ పన్ను సాధారణంగా వసంత కాలంలో చెల్లింపబడుతుంది. ఇప్పుడు ఆకురాలు కాలం ఆరంభమయ్యింది. నెలల

తరబడి క్రీస్తు కపెర్నహూములో లేడు. అది ఆయన నివాస స్థానము. ఆయన పట్టణంలో ఉన్నాడని విన్న పన్నువసూలు చేసేవారు ఆయనను వెదకుతూ వచ్చారు. ఆయనకు విరోధమైన సాక్షాలు వెదకుతూ వారు వచ్చియుండవచ్చు.

ఆయన కపెర్నహూములో ఉన్నప్పుడు, క్రీస్తు తరచుగా పేతురు యింట బస చేస్తుంటారు (మార్కు 1:29, 30; 2:1లను చూడు), గనుక ఆయనను కనుగొనడానికి వారు అక్కడికి వెళ్లారు. తన యింటి[16] ఎదుట పేతురును కలిసికొని, "మీ బోధకుడు ఈ అరషెకెలు చెల్లింపడా" అని అడిగారు (మత్తయి 17:24బి). మాటలలో ఎన్నడు తీసి పోని అపొస్తలుడు, "చెల్లించుననెను" (25ఎ వ.). గతంలో ప్రభువు ఈ పన్ను కట్టియుండవచ్చు గనుక అతడు "చెల్లించుననెను." ధర్మశాస్త్రానికి లోబడడాన్ని గూర్చి క్రీస్తు బోధించినట్టు అతనికి తెలుసు గనుక అతడు ఈ జవాబు యిచ్చియుండవచ్చు, పేతురుకు అది వాడుకయే గనుక తన నోటికి తొలిగా వచ్చిన మాట అతడు మాట్లాడియుండవచ్చు.

పేతురు కారణం ఏమైయున్నా, ఏమి జరిగిందో ఎరిగిన ప్రభువు, ఒక ముఖ్యమైన పాఠాన్ని బోధించడానికి దీనిని అవకాశంగా వినియోగించుకున్నారు. ఈ విషయం తెలుపడానికన్నట్టు, ఇంటిలోనికి పేతురు ప్రవేశించాడు. "అతడు ఇంటిలోనికి వచ్చి మాటలాడక మునుపే యేసు ఆ సంగతి ఎత్తి – సీమోనా, నీకేమి తోచుచున్నది? భూరాజులు సుంకమును పన్నును ఎవరి యొద్ద వసూలు చేయుదురు? కుమారుల యొద్దనా, అన్యులయొద్దనా? అని అడిగెను" (25 వ.). ఈ ప్రశ్నకు జవాబు చెప్పడంలో పేతురుకు సమస్యలేదు. "అన్యులయొద్దనే" అని అతడు బదులిచ్చాడు (26ఎ వ.). "అలాగైతే కుమారులు స్వతంత్రులే." దేవుని (రాజు) కుమారుడైన తాను కట్టనవసరం లేదనే విషయం విదితమే.[17] దీన్ని యింకో విధంగా చెప్పాలంటే, దేవుని కుమారుడుగా యేసు దేవాలయపు పన్ను కట్టనవసరంలేనివాడే. అయితే అలా చేయడం వలన సమస్య ఏర్పడుతుంది. శిష్యుడు తన హక్కులకొరకు నిగ్గదీయకూడదు, అలా చేస్తే అతడు తన యజమానుని పనికి హాని కలిగించువాడై యుంటాడనే పాఠం పేతురు నేర్చుకోవాలి.

ప్రభువు యిలా తన మాటలను కొనసాగించారు: "అయినను మనము వారికి అభ్యంతరము కలుగజేయకుండునట్లు నీవు సముద్రమునకు పోయి, గాలము వేసి,[18] మొదట పైకి వచ్చు చేపను పట్టుకొని, దాని నోరు తెరచిన యెడల ఒక షెకెలు దొరుకును; దానిని తీసికొని నా కొరకును నీ కొరకును వారికిమ్మని అతనితో చెప్పెను" (27 వ.). రిచ్చర్డ్ రోజర్స్ యిలా రాశాడు: "ఎంత వైపరీత్యమిది! దేవాలయపు సుంకముగా చెల్లించవలసిన అరషెకెలు లేని పేదరికములో మునిగియున్న రాజు."[19] "షెకెలు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం – *Sater*, నాలుగు డ్రాచ్మ[20] విలువ చేసే గ్రీకు నాణ్యము యిద్దరు మనుష్యులకు దేవాలయపు సుంకము చెల్లించడానికి సరిపోయినంత.

క్రీస్తు ప్రతిపాదించిన అద్భుతము ఏకైకమైనది. డబ్బుతో సంబంధం కలిగింది యిది ఒక్కటే. వ్యక్తిగతంగా ఆయనకు లాభం కలిగించింది యిది ఒక్కటే. దాని పర్యవసానాన్ని గూర్చి తెలుపని అద్భుత సంఘటన యిది ఒక్కటే. ప్రభువు అద్భుతాలలో బహు వింతైనా అద్భుతం యిది ఒక్కటే, ఒక జాలరికి ప్రభువు ఈ సందర్భంలో చెప్పిన మాటలు

తమాషాగా ఉన్నాయి – చేప నోటిలో తన సమస్యకు పరిష్కారం కనుగొనడం వింతయే. అతడు చేప నోటిని అనాలోచనగా తెరుస్తూ ఉండేవాడు.

అయినా, అద్భుతం యొక్క క్రొత్తదనం, యేసు ఆజ్ఞలలోని ప్రాముఖ్యమైన మాటలు మరుగుచేయ కూడదు: “మనము వారిని అభ్యంతర పెట్టకుండునట్లు” లేక “అభ్యంతరము కలుగజేయకుండునట్లు.” “అభ్యంతరపెట్టు” అనేది “హేళనచేయు” అని అర్థమిచ్చు గ్రీకు పదంనుండి వచ్చింది. అధికారుల యొక్క భావాలను అభ్యంతరపరచ కూడదని క్రీస్తు ఆలోచన కలిగియున్నారు. తన పరిచర్యపై ప్రీతికరము కాని వెలుగు పడకూడదనే అక్కరను ఆయన కనుపరచారు. హక్కులకొరకు దెబ్బలాడే దానికి పైన ఏది – సరియైనదో దాన్ని చేయడం ప్రాముఖ్యతను పొందుతుందనే సంగతి పేతురు గ్రహించాలని ఆయన కోరారు.

ఈ ఆలోచన “కఠినమైన మాట” (యోహాను 6:60). మన హక్కుల కొరకు దెబ్బలాడడం సహజం. మనం దేనికి పాత్రులమో దాన్ని పొందాలని డిమాండ్ చేస్తాం లేక అధికార పూర్వకంగా అడుగుతాం. న్యాయబద్ధంగా మనకు చెందినది మనకు దక్క కుండా చేసే దానితో పోరాడతాం. సహజమైన మనోభావనకు పైగా నిలవాలని ఆయన మనకు పిలుపునిస్తున్నారు. ఆయన పనిని మన కార్యకలాపాలు బాధింపబడ కూడదని ఎల్లప్పుడు ఆలోచన కలిగియుండాలి, మన లేఖనపు భాషను మనం ఉపయోగించి నట్టయితే, మన హక్కుల కొరకు మనం దెబ్బలాడినప్పుడు, “అభ్యంతరం కలిగించువారమై యుంటాం” క్రీస్తు పనిని బట్టి మనం మన హక్కులను పోగొట్టుకొనువారమై యుండాలి.

ఈ విధంగా తమును తామే మరచిపోవాలని యేసు కేవలం బోధించడం మాత్రమే కాదు; ఆయన అలాగే జీవించారు కూడా. ఆయన పరిచర్య ఆరంభంలోనే యిది ప్రదర్శింపబడినట్లు మనం చూచాం. ఆయన పాపములేనివాడు గనుక యోహాను చేత ఆయన బాప్తిస్మం పొందనవసరంలేని వాడైయున్నాడు (హెబ్రీ. 4:15; మత్తయి 3:14 చూడు) నీతి యావత్తు నెరవేర్చడానికి గాను ఆయన తన హక్కును వదలుకొన్నారు (మత్తయి 3:15). క్రీస్తు పరిచర్య అంతంలో యిది మరల ప్రదర్శింపబడడం మనం చూస్తాం. మరణమునకు పాత్రమైనది ఆయన ఏమియు చేయలేదు గనుక (లూకా 23:4), మరణించకుండుటకు ఆయనకు హక్కు ఉంది; కాని మనం రక్షింపబడ దానికిగాను ఆయన తన హక్కును వదలుకున్నారు (1 కొరింథీ 15:3).

నిజమైన శిష్యుడు ప్రభువు మహిమ పరచబడడం, ఆయన పని వర్థిల్లడంలో అక్కర కలిగియుంటాడు కాని తన హక్కుల సాధనపై దృష్టిని నిలపడు.[21]

## ప్రభువు పనిని వృద్ధిచేయి, నీ సొంత అభిలాషలను కాదు (మత్తయి 18:1-14; మార్కు 9:33-50; లూకా 9:46-50)

కొంచెం ముందుగా, మెస్సీయా రాజ్యాన్ని తన సంఘముగా కట్టుదునని యేసు సూచించారు (మత్తయి 16:18, 19). ఆయన రాజ్యము ఆత్మసంబంధమైనదై యుంటుందని – అది భూసంబంధమైనది, శరీరసంబంధమైనది, రాజకీయమైనది కాక

ఉంటుందని తన శిష్యుల మనస్సుల్లో నాట ప్రయత్నిస్తూనే ఉన్నారు. అది దేశపటంలో కాదు, మనుష్యుల హృదయాలలో ఉంటుంది. సత్యాన్ని గ్రహించడంలో తన శిష్యులు పూర్ణంగా విఫలమయ్యారు. తరువాత దాఖలు చేయబడిన సంఘటనలో వారికి గ్రహింపు లేకపోవడం విదితమైయుంది.

ఒక రోజు, వారు ప్రయాణం చేస్తూ ఉండగా, "వారిలో ఎవరు గొప్పవాడని" ఆ పన్నెండుమంది వాదించు కొంటున్నారు (లూకా 9:46; మత్తయి 18:1; మార్కు 9:34). ఈ వాదన ప్రభువు పేతురుకు చేసిన వాగ్దానం వలన గాని (మత్తయి 16:19) లేదా ఆయన పేతురు, యాకోబు, యోహానులను మాత్రమే తనవెంట తోడుకొని పోయినందున గాని (మత్తయి 17:1) ఉద్భవించియుండవచ్చు. దీని విషయంలో మనకు ఏ వివరాలు యివ్వబడలేదు. ఈ వాదనలో ఏ అపొస్తలుని మనం మినహాయించ నవసరంలేదు – భూ సంబంధమైన రాజ్యంలో పేతురు, యాకోబు, యోహానులను ఉన్నత పదవులకు ప్రభువు తలంచుతున్నట్టి భావన వారికి కలిగియుండవచ్చు.[22]

వారు తమ గమ్యానికి చేరుకున్నప్పుడు,[23] "–మార్గమున మీరు ఒకరితో ఒకరు దేనిని గూర్చి వాదించుచుంటిరని" ఆయన వారినడిగారు (మార్కు 9:33). మొదటిలో వారు జవాబు చెప్పలేదు (మార్కు 9:34), అది ఏ కారణాన్ని బట్టియైనా, వారు దేనిని గూర్చి తర్కించుకుంటున్నారో ప్రభువుకు తెలిసిన సంగతి వారు గ్రహించినప్పుడు (లూకా 9:47), ''పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడని'' వారాయనను అడిగారు (మత్తయి18:1).

## పిల్లలకు సంబంధించిన ప్రాథమిక పాఠం

"పేతురు ప్రాధాన్యమును బోధించడానికి యేసు కోరుకొనియుంటే దీనికంటే శ్రేష్ఠమైన అవకాశం లభించియుండేది కాదు" అని మెగ్గార్వే అన్నాడు.[24] దానికి బదులు, బహుగా అవసరమైన ఒక పాఠాన్ని నేర్పించడానికి ప్రభువు ఈ అవకాశాన్ని ఉపయోగించు కున్నారు: –"ఎవడైనను మొదటివాడైయుండగోరినయెడల, వాడందరిలో కడపటివాడును అందరికి పరిచారకుడునై యుండవలెనని" చెప్పెను (మార్కు 9:35; లూకా 9:48బి).

వారికి ఈ సందేశం అర్థమగునట్లు, మహా గొప్ప బోధకుడు సజీవమైన దృశ్యసాధనను వినియోగించారు: "ఆయన యొక చిన్న బిడ్డను[25] తనయొద్దకు పిలిచి, వారిమధ్యను నిలువ బెట్టి" (మత్తయి 18:2); "వానిని ఎత్తి కౌగలించుకొని" (మార్కు 9:36), ఆయన తన శిష్యులతో యిట్లనెను: –"మీరు మార్పునొంది బిడ్డలవంటివారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలే తన్ను తాను తగ్గించుకొను వాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు" (మత్తయి 18:3, 4).

క్రీస్తు మాటల్లోనుండి అనేక సత్యాలు లాగవచ్చు, ఉదాహరణకు, ఆదాము పాపమును బట్టి శిశువులు పాపంలోనే పుట్టారనే తప్పుడు సిద్ధాంతాన్ని వెలుపలికి ఎత్తి చూపవచ్చు. రాజ్యములో ప్రవేశించడానికి మనం పిల్లలవంటివారం కావాలని యేసు బోధించాడు. చిన్న బిడ్డల బాప్తిస్మమనే తప్పుడు ఆచారాన్ని ప్రభువు మాటలు ఎత్తి

చూపాయి: తాను "ఉన్నపాటుననే" ఒక పిల్లవాడు రాజ్యంలో ఉండ సిద్ధపడ్డాడు. అలాగున వానిని చేయడానికి మానవ కల్పితమైన ఆచారమేమి అవసరముండదు.

ఏదియెలాగున్నా, క్రీస్తు తన ఉదాహరణలలో ఒక నగ్నసత్యం మీద దృష్టిని కేంద్రీకరించారు: అది వినయము యొక్క అవసరత,[26] సేవచేయించుకునే దానికంటే సేవచేయడం యొక్క అవసరత. ఆ దినాల్లో, నైతికమైన కొలబద్ద గీటున పిల్లలుండేవారు. కాని ఇప్పుడు వారు సేవలందుకోడానికి ముందుంటారు. ఆనాడు వారు చివర ఉండేవారు. రాజ్యంలో ఏదైనా విలువ గలవారుగా ఉండాలంటే, వారు వినమ్రమైన భావాన్ని వహించాలనే [27] (వహించుటకు సిద్ధంగా ఉండాలనే) దాన్ని తన శిష్యులు చూడాలని ప్రభువు ప్రయత్నిస్తున్నారు.

అణకువ క్రొత్త నిబంధన అంతటిలో బోధించబడింది.[28] పౌలు యిలా అన్నాడు: "... వినయపూరితమైన మనస్సుగలవారై ఒకనినొకడు తనకంటే యోగ్యుడని యెంచుడి" (ఫిలిప్పీ. 2:3). పేతురు యిలా వ్రాశాడు,

> ... మీరందరు ఎదుటివానియెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును. దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీన మనస్కులైయుండుడి (1 పేతురు 5:5, 6).

మొదటివాడవై యుండగోరితే నీవు కడపటి వాడవైయుండాలి! ఈ సూత్రాలను గ్రహించడం మొదటి శతాబ్దపు శ్రోతలకు కష్టంగా ఉండేది. అలాటప్పుడు అంగీకరించడం ఎలా జరుగుతుంది? నేటి అతిశయపు, స్వార్థాన్ని పెంచుకునే లోకంలో యిది రెండంతలు కష్టతరంగా ఉంటుంది. నీవు నన్ను పోలియున్నట్టయితే, క్రీస్తు పలుకులు నీ హృదయంలో ప్రార్థనను ప్రేరేపిస్తాయి: "దేవా, ఎక్కువ వినయం కలిగియుండడానికి, ఎక్కువ చిన్నబిడ్డవలే ఉండడానికి నాకు సహాయము చేయండి."

**పిల్లలకు సంబంధించిన యితర పాఠాలు**

ప్రభువు చూపిన ప్రత్యక్ష ప్రదర్శన పిల్లలకు సంబంధించి ప్రత్యక్షంగాను పరోక్షంగాను పలురకాలైన పాఠాలను పరిచయం చేశాయి (మత్తయి 18:5–14, ప్రత్యేకించి 5, 6, 10, 14 వచనాలు). సందేశం ముందుకు సాగినప్పుడు "చిన్నవారు" అనే పదం కేవలం పిల్లలు మాత్రమే కాకుండ, చిన్న పిల్లలవంటి విశ్వాసముగల శిష్యులకు కూడా వర్తించేలా[29] ఉపయోగింపబడింది. వీటిలో ఎక్కువ పాఠాలు చిన్నపిల్లలకేమి పిల్లలవంటి స్వభావముగల శిష్యులకు సైతం వర్తిస్తాయి.

చిన్నవారిని చేర్చుకొనుట (మత్తయి 18:5; మార్కు 9:37; లూకా 9:48–50). చిన్న వారిని ఆటంకపరచక నా యొద్దకు రానియ్యుడి అంటూ తన ప్రసంగంలోని ఈ భాగాన్ని ఆరంభించాడు. "– ఇట్టి చిన్న బిడ్డలలో ఒకనిని నా పేరట చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును; నన్ను చేర్చుకొనువాడు నన్ను గాక నన్ను పంపినవానిని చేర్చు

కొను"ను (మార్కు 9:37).[30] చిన్న పిల్లలు ప్రత్యేకమైనవారు. అట్టి ప్రతివానిలో దాగియున్న శక్తి – మేలుకైనా కీడుకైనా – గొప్పదైయుంటుంది. వారిని సహించడం న్యూసెన్స్ అని తలంచకూడదు. వారిని మనం ప్రేమించాలి, పోషించాలి, కాపాడ ప్రయత్నించాలి. వారిని రూపమెత్తిన వారిని అదృష్టంగా భావించాలి, సరియైన మార్గంలో వారికి భోధించి తీర్చిదిద్దాలి (సామెతలు 22:6).

"నా పేరిట" అనే పదాన్ని ప్రభువు ఉపయోగించారు, ఆయన పేరట ఏదో చేస్తున్న ఒకని యోహాను చేర్చుకొననిది "నా పేరట" అనే దానితో జ్ఞాపకం చేయబడింది. కొన్ని సార్లు విద్యార్థులు చేయునట్లు, అతడు తన భోదకుని ఆటంకపరచాడు : "యోహాను – ఏలినవాడా, యెవడో యొకడు నీ పేరట దయ్యములను వెళ్లగొట్టగా మేము చూచితిమి; వాడు మనలను వెంబడించువాడు కాడు గనుక వానిని ఆటంకపరచితిమని చెప్పెను" (లూకా 9:49).

యోహాను సూచించిన "యెవడో యొకడు" ఎవడు? లేఖనం మనకు తెలుపలేదు. "ఎవడో యొకడు" దయ్యములను వెళ్లగొట్టుచున్నందున, అతడు తరువాత ఆయన నామమును ఉచ్చరించిన నకిలీ వారివంటివాడు కాకపోయి ఉండవచ్చు (అపొ. 19:13–16). ఈ పన్నిద్దరు కాకుండ యేసుకు యితర శిష్యులున్నారని మరచి పోకూడదు (లూకా 6:13). పైగా, ప్రభువు యొక్క పరిచర్య కాలంలో ప్రభువు అద్భుత శక్తులనిచ్చింది కేవలం అపొస్తులులకు మాత్రమే కాదు (లూకా 10:1,17లను చూడు).

''అతడు మనవెంట వచ్చువాడు కాడు'' అనేవి యోహాను యొక్క కీలక పదములైయున్నాయి. మరో విధంగా చెప్పాలంటే, ఆ సమయంలో ప్రభువుతో తిరుగుతున్న పన్నెండు మంది అపొస్తులులలో అతడు ఒకడై యుండ లేదని అతని భావం కావచ్చు. ఈ చర్చా సన్నివేశం అపొస్తులులు అత్యాసక్తిని ప్రదర్శిస్తున్నప్పుడు జరిగిందని జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈ పన్నెండుమంది యేసు యొక్క యితర శిష్యుల మీద అసూయ కనుపరచి యుండవచ్చు. ఆ దయ్యాలు వెళ్లగొట్టేవాడు అపొస్తలుడు కాకపోయినా, కొద్దిసేపటిముందు వీరు చేయలేని దానిని చేయుటకు అతనికి చాలినంత విశ్వాసం ఉండియుండవచ్చు (మత్తయి 17:16, 19, 20).

ప్రభువు యోహానుకు యిలా బదులిచ్చారు, "– వానిని ఆటంకపరచకుడి; నా పేరట అద్భుతము చేసి నన్ను చులకనగా నిదింపగల వాడెవడును లేడు; మనకు విరోధికానివాడు మన పక్షముగానున్నవాడే" (మార్కు 9:39, 40). ప్రభువు యొక్క ప్రధానమైన తలంపు తేటగానే కన్పిస్తుంది. మనం పొందగల స్నేహితులందరు మనకు అవసరమే. నేడు నా విషయమై అనేకులు కీడునే పలుకుతున్నారు. కనీసం ఒకడైనా నా పక్షాన ఉన్నట్టు వినడం ఆదరణగా ఉంది అన్నట్టు ప్రభువు మాటలున్నాయి.[31]

"మనకు విరోధి కానివాడు మన పక్షమున ఉన్నవాడే" అనే మాటలు – విషాదకరంగా, తప్పుగా ఉపయోగిస్తున్నారు – ఆయన "కొరకు" జీవిస్తున్నట్టు చెప్పుకొంటూ, ఆయన నామంలో సత్క్రియలను చేస్తే ఆయన అంగీకరిస్తాడని 40వ వచనాన్ని వారు చూపుతున్నారు అందువలన అట్టివారిని మనం కూడా అంగీకరించాలని వారు నిగ్గదీస్తున్నారు – వారు క్రీస్తు ఆజ్ఞలకు లోబడినా లోబడకపోయినా, ఈలాటి వ్యాఖ్యానము

మత్తయి 7:21-23ను ఖండిస్తుంది:

> – ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి – ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు – నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును.

ప్రభువు ముందుగా ప్రకటించిన సత్యానికి ఉన్న మరొక భాగము[32] మార్కు 9:40లో సూచింపబడింది: "నా పక్షమున నుండనివాడు నాకు విరోధి; నాతో కలిసి సమకూర్చనివాడు చెదరగొట్టువాడు" (మత్తయి 12:30). ఈ రెండు లేఖన భాగాలను ఒకదాని ప్రక్కన ఒకటి పెట్టినప్పుడు ప్రభువు విషయమై తటస్థంగా ఉండడాన్ని రద్దు చేస్తుంది.

మార్కు 9:41లో, చేర్చుకొనడం అనే అంశానికి ప్రభువు తిరిగివచ్చి, దానిని యిప్పుడు ఆయన తన అపొస్తలులకు వర్తింపజేస్తున్నారు: "మీరు క్రీస్తు వారని నాపేరట మీకు గిన్నెడు నీళ్లు త్రాగనిచ్చువాడు, తమకు రావలసిన ఫలము పోగొట్టుకొనడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." ప్రభువు ఈ ప్రతిపాదనను చేసినప్పుడు, ఒకే వచనంలోనికి, ఒకే కార్యములోనికి రక్షణకు కావలసినదంతయు ఆయన కుదించలేదు. అది అలాగే జరిగియుంటే, విశ్వసించి బాప్తిస్మంపొందాలనే దాన్ని మనం వదులుకోవచ్చు (మార్కు 16:15, 16; గలతీ. 3:26, 27). జనుల చేతికి నీటి గ్లాసులను యిచ్చి, అవి క్రైస్తవులకు యివ్వండి అని చెప్పియుండేవారమే. ఆయన నామమును ధరించిన ప్రజలను ప్రోత్సహించు వారియందు దేవుడు ఆనందిస్తాడని ప్రభువు తెలిపారు.

*చిన్న వారిని తిరిగి బలపరచడం* (మత్తయి 18:6-10; మార్కు 9:42-50). క్రీస్తు తిరిగి చిన్నవారి అంశం వద్దకు వచ్చారు. "నాయందు విశ్వాసముంచు ఈ చిన్నవారిలో అభ్యంతరపరచు వాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటి రాయి కట్టబడినవాడై మిక్కిలి లోతైన సముద్రములో ముంచి వేయబడుట వానికి మేలు" (మత్తయి 18:6; మార్కు 9:42 చూడు). "తిరుగటి రాయి" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం పెద్ద బరువైన గాడిదచే త్రిప్పబడే రాయియై యుండాలి, ఆలాటి బరువుతో[33] నడిసముద్రములో పడవేయబడుట గొప్ప విపత్కరమైనదైయుంటుంది. చిన్నవారిని అభ్యంతర పరచడానికి తెగించకూడదు.

చిన్న బిడ్డలకు గాని, క్రొత్తగా జన్మించిన వారికి గాని, సాధారణంగా క్రైస్తవులకు యిది వర్తిస్తుంది. ఇతరులు తప్పుచేసేలా మనం ప్రభావితం చేయకూడదు (రోమా 14:13, 21). ఎవరిద్వార అభ్యంతరాలు కలుగుతాయో వారికి శ్రమ అని చెప్పబడింది (మత్తయి 18:7).

ప్రభువు పలుకులు స్వయం పరీక్షకు పిలుపునిస్తున్నాయి. ఇతరులు మనకు హానికలిగించే దేనినైనా మనం ఉండనిస్తున్నామా? అలాగైనట్టయితే, అలాటి దాన్ని మన

జీవితాల్లోనుండి తీసివేసికోవాలి:

> నీ చెయ్యి నిన్ను అభ్యంతరపరచిన యెడల దానిని నరకివేయుము; నీవు రెండు చేతులు కలిగి నరకములోని ఆరని అగ్నిలోనికి పోవుటకంటే అంగహీనుడవై జీవములో ప్రవేశించుట మేలు. నీ పాదము నిన్ను అభ్యంతరపరచినయెడల దానిని నరికి వేయుము; ... కుంటివాడవై నిత్యజీవములో ప్రవేశించుట మేలు. నీ కన్ను నిన్ను అభ్యంతరపరచినయెడల దాని తీసి పారవేయుము, రెండు కన్నులు కలిగి నరకములో పడవేయబడుట కంటే ఒంటి కన్ను గలవాడవై దేవుని రాజ్యములో ప్రవేశించుట మేలు. నరకమున వారి పురుగు చావదు; అగ్ని ఆరదు"[34] (మార్కు 9:43-48).

ముందుగా కొండమీద ప్రసంగమందు యేసు ఈలాటి పద ప్రయోగాన్ని చేసారు (మత్తయి 5:27-30 చూడు[35]). దేహము అంగహీనంగా చేయబడడాన్ని క్రీస్తు ప్రోత్సహించడంలేదు. మన జీవితాల్లో కీడును ప్రోత్సహించే దేదైనా - అది ఎంత ప్రశస్తమైనదైనా సరే - దాన్ని కఠినంగా అణచివేయాలి.

నరకాన్ని గూర్చి మాట్లాడుటలో, "అగ్ని ఆరదు, పురుగు చావదు" అని చెప్పినప్పుడు ప్రభువు ఎదురు చూడని ఈ మాటలను పలికారు: "ప్రతివానికి ఉప్పుసారము అగ్ని వలన కలుగును" (మార్కు 9:49).[36] గతంలో ఆయన ఉప్పును సాదృశ్యంగా ఉపయోగించాడు (మత్తయి 5:13).[37] భద్రపరచు ఏజెంటుగా అది సూచింపబడింది. భద్రపరచబడెడు భావనయే యిక్కడ కూడా సూచింపబడియుండవచ్చు: భక్తిహీనులు నరకములో "భద్రంగా" ఉంచబడతారు. అంటే వారెన్నడు చనిపోరు. పరలోకమందు భద్రపరచబడతారనేది మహిమా యుక్తమైన ఆలోచనయైయుంది; నరకంలో భద్రపరచబడతారనేది పోల్చదగిన దాని కంటే ఎక్కువ భయానకమైనది.

తరువాత వచనంలో, క్రీస్తు ఉప్పు అనే పోలికకు మరొక మలుపు త్రిప్పారు: "ఉప్పు మంచిదే గాని ఉప్పు నిస్సారమైన యెడల దేనివలన మీరు దానికి సారము కలుగజేతురు? మీలో మీరు ఉప్పుసారముగలవారై యుండి యొకరితో ఒకరు సమాధానముగా ఉండుడని చెప్పెను" (మార్కు 9:50). తన కొండ మీద ప్రసంగంలోని పాయింటును ప్రభువు తిరిగి యిక్కడ అన్నారు (మత్తయి 5:13). ఈ వర్తింపును ఆయన దానికి జత చేశారు. వారి మధ్య వారు వాదించుకుంటూనే ఉంటే (లూకా 9:46), వారు తమ ఉప్పు సారాన్ని పోగొట్టుకుంటారు. అప్పుడు వారు లోకమునకు ఉప్పయి ఉండబోరు. వారు ఒకరితో ఒకరు సమాధానము గలవారైయుండాలి. అలాగే మనము కూడ ఒకరితో ఒకరు సమాధానము గలవారమై యుండవలసియుంది!

***చిన్నవారిని గౌరవించ వలసియుంది*** (మత్తయి 18:10).[38] మరోసారి ప్రభువు చిన్నవారనే తన అంశానికి తిరిగి వచ్చారు. "ఈ చిన్నవారిలో ఒకనినైనను తృణీకరింపకుండ చూచుకొనుడి. వీరి దూతలు, పరలోకమందున్న నా తండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోకమందు చూచుచుందురని మీతో చెప్పుచున్నాను" (మత్తయి 18:10). "తృణీకరించు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం "క్రిందికి", "మనస్సులో" అని అర్థమిచ్చునట్టి సంయుక్త పదం. ఒక వ్యక్తిని చిన్న చూపు చూచుట అనే అర్థాన్ని అది సూచిస్తుంది. మనం బిడ్డలను లేక క్రొత్తగా జన్మించిన వానిని లేక దేవుని ఏ కుమారునైనా

ఎన్నడూ చిన్నచూపు చూడకూడదు – దేవుని సముఖములో ప్రతివ్యక్తి ప్రశస్తమైనవాడే.

10వ వచనం చివరి భాగం బహు విశేషంగాను మనస్సును ఆకట్టుకునేది గాను ఉంది: "వీరి దూతలు పరలోకమందున్న నా తండ్రి ముఖమును పరలోకమందు చూచు చుందురు." "గార్డియన్ ఏంజిల్స్" అనే పరిథిని గూర్చి రాయుటకు యిది హేతువయ్యింది. "రక్షణయను స్వాస్థ్యము పొందబోవు వారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు" దేవదూతలని బైబిలు బోధిస్తుంది (హెబ్రీ. 1:14). దేవదూతల యొక్క పరిచర్య సాధారణమైనది మాత్రమేగాకుండ ప్రత్యేకమ్తైనది, కొందరు వ్యక్తుల భద్రతను దేవదూతలలో కొందరికి అప్పగింపబడింది – అని మెగ్గార్వ్ అంటాడు.[39] ఈ సాధారణమైన సత్యాలకు మించినదేదైనా ఊహాగానమే.

ప్రతి దినము పసిపిల్లలు చని పోతున్నారనేది వాస్తవం. కొన్ని సార్లు బహు కఠినమైన పరిస్థితుల్లో మరణిస్తారు. దేవుని ప్రకృతి సూత్రాలను ప్రక్కన పెట్టడానికి "గార్డియన్ ఏంజేల్స్‌కు" అధికారం యివ్వబడలేదని ఇట్టి పరిస్థితి మనలను ఒప్పిస్తుంది. వాస్తవానికి, వారి ప్రాథమిక అక్కర భౌతికమైన ఆరోగ్యానికి సంబంధించింది కాదు గాని ఆత్మ సంబంధమైనదని దేవుని వాక్కుల అసాధారణమైన, సమాచారాన్ని తెలుపుతుంది. దేవుడు తనవారిని కాచును అనే దానికి మత్తయి 18:10 కేవలం రుజువైయున్నట్టు తలంచి మనం అక్కడ ఆగవలసి యుంటుంది (1 పేతురు 5:7; యెహెజ్కేలు 34:12).

*చిన్నవారిని పునరుద్ధరించడం* (మత్తయి 19:12–14). మనలో ఎక్కువ మందికి బాగా ఎరుకైయున్న ఒక ఉదాహరణతో చిన్నవారిని గూర్చిన ప్రభువు బోధను ముగింపుకు తెద్దాం:

> నూరు గొఱ్ఱెలుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల తొంబదితొమ్మిదింటిని కొండలమీద విడిచివెళ్లి తప్పిపోయినదానిని వెదకడా? వాడు దాని కనుగొనినయెడల తొంబదితొమ్మిది గొఱ్ఱెలను గూర్చి సంతోషించునంత కంటె దానిని గూర్చి యెక్కువగా సంతోషించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఆలాగుననే ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోకమందున్న మీ తండ్రి చిత్తము కాదు (మత్తయి 18:12–14).

తప్పిపోయిన గొఱ్ఱె కథ, పోగొట్టుకున్న నాణ్యము, తప్పిపోయిన కుమారుడు అన్నది లూకా జ్ఞాపకముండే అధ్యాయాలలో ఒకటైయుంది. అక్కడ ఆయన పాయింటు ఏమో ఇక్కడ కూడా ఆయన పాయింటు అదే: "ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని" దేవుడు కోరుచున్నాడు (2 పేతురు 3:9).

మరల, వర్తింపు పలు రకములైన "చిన్నవారికి" చేయవచ్చు: చిన్నపిల్లలు ఎదిగిన మీదట పాపమనే కొండలపై చెదరి పోతారు (రోమా 3:23). మెల్లగా వాటిని తిరిగి ప్రభువునొద్దకు తోడుకొని రావలసియుంది. క్రొత్తగా మారిన వాడో, లేక దీర్ఘకాలంగా క్రీస్తులో ఉన్నవాడో పడిపోయే అవకాశముంది (హెబ్రీ. 2:1). అట్టివారిని సాత్వికమైన మనస్సుతో మంచి దారికి రాబట్టవచ్చు (గలతీ. 6:1; యాకోబు 5:19, 20 చూడు).

## ముగింపు

యేసు చర్చ పూర్తి కాలేదు. సహోదరుల మధ్య బహు ప్రత్యేకమైన బాంధవ్యం ఉండగోరుతున్నాడని మనం చూద్దాం (మత్తయి 18:15–35). ఆ ప్రధానమైన అంశాన్ని గూర్చిన చర్చకు వచ్చే పాఠం వరకు మనం ఆగవలసియుంది.

ముగింపులో,[40] మత్తయి 18:3, 4లోని ప్రభువు యొక్క ప్రతిపాదనకు నేను తిరిగి రాదలచుకున్నాను "– మీరు మార్పు నొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డలవలే తన్ను తాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోక రాజ్యంలో గొప్పవాడు." పసి బిడ్డవలే తన్ను తాను తగ్గించుకొనని ఎవడును పరలోక రాజ్యములో గొప్పవాడు కాడని మన పాఠం చూపించింది. ఆలాటి వినయము లేక అణకువ లేని ఎవడును రాజ్యములో ప్రవేశింపడని నేను యిప్పుడు సూచింపగోరుతున్నాను.

వారు పాపమందు నశించియున్నారని అంగీకరింపలేనంత గర్వంగా కొందరున్నారు. యేసు యొక్క అవసరతను గుర్తించ లేని స్థితిలో కొందరున్నారు; బాప్తిస్మము ద్వార ఆయన అధికారానికి లోబడలేని స్థితిలో కొందరున్నారు. ఆలాటి అతిశయము ఆత్మను నాశనం చేస్తుంది! హానికరమైన ఆ అతిశయము నీ జీవితాన్ని ఏలకుండాలని నా ప్రార్థన.[41] ప్రభువు యొక్క యిష్టము నీవు నెరవేర్చవలసి యుంటే, నీ అతిశయాన్ని పారవేసి, నేడే ఆ పని జరిగించు!

## నోట్సు

ఈ పాఠంలోని ఆయా భాగాలను ప్రసంగాలుగా పెంచవచ్చు. దయ్యము పట్టిన బాలుని బాగు చేయడం దీని తరువాత వస్తుంది. "కొండ శిఖరములనుండి లోయల లోనికి" అంటూ ఈ పాఠాన్ని సంధించి – పర్వత శిఖరముల అనుభవం కొన్నిసార్లు కావలసి వచ్చినప్పుడు మనం లోయల్లో జీవిస్తాం అని వివరింపవలసియుంటుంది.

చేప నోటిలోని షెకెలు అనే రమ్యమైన అద్భుతాన్ని ఆధారం చేసికొని ప్రయోజన కరమైన చర్చ చేయవచ్చు. "చిన్నవారి" మీద క్రీస్తు యొక్క ఉపదేశం పలు విధములైన ఉద్దేశాలను, పిల్లలపట్ల మన బాధ్యతతో సహా పలు విషయాలను చర్చించవచ్చు. పసిపిల్లల వంటివారు కావలెనను ప్రభువు సందేశం అనేక పాఠాలకు నాంది పలికింది. "పసి పిల్లలవంటి కాని పిల్లచేష్టలుకాదు" అనే ప్రసంగం ట్రూత్ ఫర్ టుడే మే 1990లో ఆంగ్లంలో వేశాను. "నీవు మార్పు పొందక పోయినట్లయితే" అని మార్పును గూర్చి ప్రసంగం చేయవచ్చు.

చివరి నోట్సు: మత్తయి 18:15–35. ఈ పాఠానికి సరిగా తగియుంటుంది. "నీ సొంత ఫీలింగ్ ప్రకారం కాక ప్రభువు ఆజ్ఞలను బట్టి నడుపించబడు" ను అనే అయిదవ లక్షణాన్ని శిష్యుల గురుతులలో చేర్చవచ్చు.

## సూచనలు


[1]The Living Bible యిలా అంది. [2]ప్రభువు యొక్క విమర్శకుల కార్యాలు, స్వభావాలు అందులో గుప్తం చేయబడ్డాయి. [3]2 తిమోతి. 2:13 చూడు. [4]దీనిమీద రాబోయే ప్రసంగాన్ని చూడు. [5]"ప్రార్థన వలననే గాని మరి దేనివలనైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను" అని మార్కు రచన చేర్చుతుంది (మార్కు 9:29). ప్రార్థన, విశ్వాసానికి మధ్యగల సంబంధం రానున్న ప్రసంగంలో చూడు. [6]"అవిశ్వాసము కలుగకుండ సహాయము చేయుము" అనే చర్చలో ఈ స్పష్టతను చూడు. [7]పలువురి అభిప్రాయాలతో పాఠకులను చెరుప కూడదు. [8]"మూడు దినముల తరువాత" అని మార్కు అంటే, "మూడవ దినమున" అని మత్తయి అంటాడు. మనలో ఎక్కువ మందికి ఈ రెండును వేరైన భావాలు యిస్తాయి – కాని యూదులకైతే అలా రాదు. యేసు మూడు దినాలు సమాధిలో ఉన్నరా లేదా అనేది మనం చదివేటప్పుడు ఈ సంగతిని జ్ఞాపకముంచుకో. [9]యేసు మరణాన్ని గూర్చిన ప్రకటన చేసిన తరువాత, రాజ్యములో ఎవరు గొప్పవారనే చర్చను అపొస్తలులు ప్రారంభించారు (లూకా 9:45, 46 చూడు). వారికి యింకా భౌతికమైన, భూసంబంధమైన రాజకీయమైన రాజ్యమును గూర్చిన మనస్సే ఉంది. [10]James Burton Coffman, *Commentary on Luke* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1975), 187.

[11]దేవాలయపు సుంకాన్ని గూర్చి గతంలో సుంకరిగా ఉన్న మత్తయి మాత్రము దాఖలు చేశాడు. [12]గ్రీకులో ఇది ఒకే పదం. [13]క్రొత్తనిబంధనలోని లూకా 15:8, 9లో మాత్రమే ఒక డ్రాచ్‌మ అని, మత్తయి 17లో రెండు డ్రాచ్‌మ అని ఉంది. [14]"కనీసపు కూలి" అని వాడుక. [15]NKJV మరియు NIVని చూడు. [16]"పేతురు యింటిలోనికి వచ్చినప్పుడు" అంటే, అధికారులతో అతడు మాట్లాడినప్పుడు అతడు వెలుపట నున్నాడని తెలియ వస్తుంది. [17]ఈ మాటలలో పేతురు పన్ను నుండి మినహాయింపబడ్డాడని అర్థం కాదు. ఏమైనా, పన్ను కట్టవలసిందే. [18]పేతురు సాధారణంగా వల ఉపయోగించేవాడు (మత్తయి 4:18). వలయైతే వందల చేపలు పడవచ్చు. ఈ సమయంలో పేతురుకు కావలసినదంతా ఒకే ఒక్క చేప. [19]Richard Rogers, *Behold Your King (Book of Matthew)* (Lubbock, Tex.: Sunset Study Series, n.d.), 22. [20]NIVచూడు.

[21]కొన్ని పరిస్థితులలో ఒకడు తన హక్కులను వదలుకోవాలని పౌలు దీర్ఘ చర్చలను చేశాడు (రోమా 14; 1 కొరింథీ. 8–10). [22]మత్తయి 20:21; మార్కు 10:37లను చూడు. [23]కపెర్నహూము (మార్కు 9:33). గలిలయ చుట్టు వారు ఎక్కువ పర్యటనచేసి, వారు కపెర్నహూమునకు తిరిగివచ్చారు. [24]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914); 430-31. [25]పేతురు పిల్లలలో ఈ బిడ్డ ఒకడై యుండవచ్చు? [26]స్వార్థాన్ని – తన్ను తాను మైమరచిపోయేది నిజమైన అణకువ అర్థరహితమైన పదాలతో – ("గొప్పవాడు," "అధముడు") పిల్లలు సాధారణంగా తమ్మును చూపించుకోరు. [27]అక్కడనుండి, తమ్మును గూర్చి స్వార్థంగా ఆలోచించేదానికి వ్యతిరేకంగా ప్రభువు తన శిష్యులను హెచ్చరించారు (మత్తయి 23:8–12; లూకా 22:24–27). [28]లూకా 14:11; 18:14; అపొ. 20:19; ఎఫెసీ. 4:2; కొలస్సీ. 3:12; యాకోబు 4:6; 1 పేతురు 3:8లను చూడు. [29]విశ్వసించు చిన్నవారిని గూర్చి మత్తయి 18:6 అంటుంది. మార్కు 9:37 శిష్యులకు గిన్నెడు చన్నీళ్లు యివ్వడంతో – చిన్న పిల్లలను చేర్చుకొనుటకు సమానంగా ఎంచు తున్నట్టుంది. తప్పిపోయిన గొఱ్ఱెల సూచన మత్తయి 18:12లో "చిన్నవారికి" ప్రత్యేకంగా సూచింపబడినట్టుంది (14 వ.). [30]తన శిష్యులను చేర్చుకొను ప్రజలను ప్రభువు ఆ మాటలతోనే సూచించారు (మత్తయి 10:40; యోహాను 13:20 కూడా చూడు).

[31]శత్రువుగా ప్రకటింపబడనివాడు, స్నేహితుడుగా గుర్తింపవచ్చు (Robert L. Thomas, ed., and Stanley N.Gundry, assoc. ed., *A Harmony of the Gospels* [Chicago: Moody Press, 1978], 125. [32]"ఫిల్ప్ సైడ్" అని అంటారు. [33]తిరుగటి రాయి కట్టి సముద్రంలో పడవేయబడడం మరణ శిక్షగా కొన్ని దేశాల నాగరికతను ఉపయోగించాయి. [34]నరకాన్ని ప్రభువు గురుతుల భాషతో వర్ణిస్తున్నారనేది విదితమే. అక్షరార్థమైన (నిప్పు) అగ్నిలో అక్షరార్థమైన పురుగులు ఉండవు. దేవుని సముఖంనుండి శాశ్వతంగా దూరంచేయబడడం ఆత్మయొక్క వేదనకు సూచనగా ఉన్నట్టుంది (2 థెస్స. 1:9). [35]"క్రీస్తు జీవితం, భాగం 2లోని" చర్చను, సూచనలను చూడు. [36]పాతనిబంధన కాలంలో నిబంధన ఉప్పు (లేవీ. 2:13) బలులను పవిత్రపరచి భద్రపరచుతూ ఉండేవి. [37]"నీవు తలంచినదానికంటే ఎక్కువ విలువగలవాడవు" అనే పాఠాన్ని రివ్యూ చేయుము. [38]11వ వచనమును లూకా 19:10లో తరువాత చూద్దాం. [39]McGarvey and Pendleton, 434. [40]ఈ పాఠంలోని మెయిన్ పాయింట్స్ నీవు రివ్యూ చేయవచ్చు.

[41]గర్వం (అహంభావం) కొన్ని క్రొత్తనిబంధన లేఖనాలు: రోమా 1:30; 2 తిమోతి 3:2; యాకోబు 4:6; 1 యోహాను 2:16 చూడు.


క్రీస్తు పరిచర్య కాలపు
పాలస్తీను
ఫెనీకయ
గలిలయ
గలిలయ
సముద్రము
దెకపొలి
మహాసముద్రము
సమరయ
యొర్దాను నది
పెరయ
(యొర్దానుకు అవతల)
యెరికో
యెరూషలేము
బేతనియ
యూదయ
మృత
సముద్రము
0 10 20
0 10 20 30